క్లుప్తంగా

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన పర్శ రమాదేవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. కాగా ఆమెకు మెరుగైన వైద్యం కోసం మంజూరైన రూ.50వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును బుధవారం వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ రఫీ కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. కందకట్ల సాంబయ్య, దామోదర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, భద్రయ్య, భిక్షపతి, అశోక్, తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని చింతనెక్కొండలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గటిక సుష్మ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవేందర్, ఎంపీటీసీ సుభాషిణివాసు, కార్యదర్శి సరిత, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సమీక్ష



సంగెం : అడిగిన వారందరికీ ఉపాధి హామీ పనులు చూపించాలని ఎంపీపీ కళావతి అన్నారు. బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామాల్లో అవగాహన కల్పించి కూలీల సంఖ్యను పెంచి ఎక్కువ మంది హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉచితంగా అందజేసిన సిమ్‌కార్డులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కొమురయ్య, ఏపీఓ లక్ష్మి, టెక్నికల్, ఎఫ్ఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

కార్డుల పంపిణీ

గీసుకొండ : మండలంలోని మరియపురంలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులను 300 మందికి సర్పంచ్ అల్లం బాలిరెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ–కేవైసీ చేయించిన కార్డులను వారికి అందజేశారు. పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఉపసర్పంచ్ చిరంజీవి పాల్గొన్నారు.

నట్టల నివారణ మందు పంపిణీ

వరంగల్ (పర్వతగిరి) : జీవాలకు నట్టల నివారణ మందు తాగించాలని సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఆమడగాని రాజుయాదవ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని వడ్లకొండలో పశువైద్యాధికారి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం గొర్రెలకు ఉచిత నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. ఉపసర్పంచ్ ఉప్పలయ్య, గోపాలమిత్ర సిబ్బంది కుమారస్వామి, గొర్రెల కాపరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



సంగెం : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ చిట్టిమళ్ల వినోద్‌కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా శ్రీలక్ష్మీ నరసింహ పరపతి సంఘంలో సభ్యుడైన వినోద్ కుటుంబానికి బుధవారం రూ. 10వేలు ఆర్థిక సాయాన్ని బాధ్యులు అందించారు. సంఘం నాయకులు లక్ష్మణ్, ఎల్లగౌడ్, రాజు, వీరస్వామి, వేణుప్రసాద్, బిక్షపతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో రాణించాలి



ఖానాపురం : విద్యార్థులు కరాటేలో రాణించాలని సర్పంచ్ వెన్ను శృతిపూర్ణచందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని ధర్మరావుపేట హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు నల్లబెల్లిలో ఇటీవల నిర్వహించిన కరాటే పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి పతకాలు సాధించడంతో బుధవారం వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం కరాటే దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డానియల్‌పాల్, కరాటే మాస్టర్ పంతంగి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల సర్వసభ్య సమావేశాన్ని రేపు(శుక్రవారం) నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీఓ ఇంద్రసేనారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసమావేశం ఎంపీపీ మోతె కళావతి అధ్యక్షతన ఉదయం 10.30గంటలకు జరుగుతుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ఏజెన్సీలో రియల్ దందా.!

- అటు నేషనల్ హైవే.. ఇటు జిల్లా ఆస్పత్రి రావడంతో భూములకు రెక్కలు
- గిరిజన చట్టాలను తుంగలో తొక్కిన రియల్టర్లు



చింతగడ్డ తండా సమీపంలోని నర్సంపేట- పాకాల రోడ్డులో వెలసిన అక్రమ వెంచర్

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని ఏజెన్సీ గ్రామం రాజుపేట.. ఈ గ్రామపరిధిలో రాజుపేట, గార్లగడ్డ తండా, జంగాలపల్లి తండా, మంజ్యా నాయక్ తండా, ముత్యాలమ్మ తండా, అడ్డబాట తండా, చింతగడ్డ తండా కలిసి ఉమ్మడి గ్రామంగా కొనసాగింది. అయితే ముత్యాలమ్మ తండా, మంజ్యా నాయక్‌తండా, జంగాలపల్లి తండాలు ఇటీవల ప్రత్యేక గ్రామపంచాయతీ ఏర్పాటు చేసినప్పటికీ ఈ తండాలన్ని ఏజెన్సీ గ్రామంలోనే కొనసాగుతున్నాయి. అయితే జాతీయ రహదారి 365 రాజుపేట గ్రామం మీదుగా వెళ్లింది. అదేవిధంగా నర్సంపేట పట్టణంలోని సర్వాపురం శివారులో జిల్లా ఆస్పత్రి నూతన నిర్మాణం పాకాల రోడ్డువైపు చేపట్టడంతో ఇటువైపు ఉన్న భూములకు ఒక్కసారిగా రెక్కలు వచ్చి రూ.లక్షల నుంచి కోట్లకు ఎగబాకింది. అయితే ఏజెన్సీ భూములు కావడంతో ఈ భూములకు రిజిస్ట్రేషన్ జరగడం లేదు. దీంతో ప్రత్యామ్నాయంగా నోటరీలు చేస్తూ భూములను కొనుగోలు చేస్తున్నారు.

ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కిన రియల్టర్లు..

రాజుపేట గ్రామంలోని భూములు పూర్తిగా అసైన్డ్ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ భూములపై పూర్తి స్థాయిలో గిరిజనులకే అధికారం ఉంటుంది. ఏన్నో ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతరులకు అవకాశం ఉంటుంది. పెసా, 1/70 చట్టాలకు విరుద్ధంగా ఈ ప్రాంతంలో భూములన్ని ఎవరోవరో ఎకరాల కొద్ది కొనుగోలు చేస్తూ, గుంటల చొప్పున విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో అమ్మకాలు చేసిన రియల్టర్లు బాగుపడుతున్నారే తప్పా సామాన్యులు మోసపోయే పరిస్థితి నెలకొంది. కొనుగోలు చేసిన భూముల్లో ఇంటి నిర్మాణానికి అనుమతులు రావు. ఎకరాల కొద్ది భూమిని కొనుగోలు చేసి అనధికారికంగా వెంచర్లు చేయడంతో గ్రామపంచాయతీకి రావాల్సిన ఆదాయం, వెంచర్లలోని గ్రామపంచాయతీ ఇచ్చే గ్రీన్‌ల్యాండ్‌ను సైతం ఇవ్వడంలేదు. దీంతో గ్రామపంచాయతీ సైతం నష్టపోయే పరిస్థితి ఉంది. అసలు చట్ట ప్రకారం ఏజెన్సీ ప్రాంతాల్లో వెంచర్లు చేయకూడదని నింబంధనలు ఉన్నప్పటికీ, దీనికి విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ప్లాట్లను చేస్తూ కాగితాలపై పేర్లను మార్చుకుంటూ వెళ్తున్నారు. తీరా వారికి నోటిస్ ఇద్దామని అధికారులు వెళ్తే ఆ భూమిపై ఎవరెవరో పేర్లు వినవస్తున్నాయి. పైగా గ్రామానికి చెందిన వారు మాత్రం ఒక్కరు కూడా కనిపించడం లేదు. దీంతో అధికారులు సైతం నివ్వెరపోతే పరిస్థితి నెలకొంది.

అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటాం..



ఏజెన్సీ గ్రామాల్లో ఎలాంటి అక్రమ వెంచర్లు చేయడానికి పర్మిషన్లు లేవు. ఎవరైనా అతిక్రమిస్తే ఊరుకునేది లేదు. గతంలో అమ్మకాలు చేస్తున్నారని తెలిసి నోటిసులు సైతం అందించాం. దీంతో అమ్మకాలు ఆగిపోయాయి. ఇటీవల అమ్మకాలు, కొనుగోలు చేసిన వారికి సైతం నోటీసులు అందిస్తాం. ఇంటి పర్మిషన్లు ఇవ్వకూడదని గ్రామపంచాయతీకి గతంలోనే నోటీసులను అందించాం. నిబంధనలకు విరుద్ధంగా ఎవరు అతిక్రమించిన చర్యలు తప్పవు.

– రామ్మూర్తి, తహసీల్దార్ నర్సంపేట

సామాజిక సేవలో ముందుండాలి

- నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



మహిళలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట: మహిళలు తాము ఎంచుకున్న రంగంలో రాణిస్తూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన క్రీడల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బహుమతులు అందజేశారు. ప్రతిభ కనబరిచిన జట్లలో విన్నర్స్, రన్నర్స్‌గా నిలిచిన వారికి నగదుతోపాటు షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, ఎంపీపీ మోతె కళావతి పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కో మాండ్ల జయగోపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మురాల మోహన్‌రెడ్డి, నామాల సత్యనారాయణ, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, ఏపీఎం మహేందర్, మండల సమాఖ్య సంఘాలు, క్లస్టర్ బాధ్యులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నిరుపేద ఎమ్మెల్యేను నేనే..

ఖానాపురం: రాష్ట్రంలో నిరుపేద ఎమ్మెల్యేలు ఎవరైనా ఉన్నారా అంటే.. అది నేనేనని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన వారితోపాటు ఆటల్లో పాల్గొన్న ప్రతీ మహిళకు బహుమతులను స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో బుధవారం ఆయన అందజేశారు. అలాగే సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేశారు. అశోక్‌నగర్, ఖానాపురం, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో మృతుల కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. చరిత్ర ఉన్నంత కాలం మహిళా దినోత్సవం సందర్భంగా క్రీడలు నిర్వహిస్తూనే ఉండాలన్నారు. నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఉగాది రోజున శంకుస్థాపనలు చేస్తామన్నారు. ముందుగా కొత్తూరులో చేపట్టిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, జెడ్పీటీసీ బత్తిని స్వప్న, వైస్ ఎంపీపీ ఉమారాణి, ఎంపీడీఓ సుమణవాణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కాస ప్రవీణ్‌కుమార్, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్‌బీఎస్ కన్వీనర్ వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు వెంకటనర్సయ్య, శైలజ, ఏపీఎం సుధాకర్, బందారపు శ్రీనివాస్, భూస అశోక్‌యాదవ్, సర్పంచ్, ఎంపీటీసీలు, రైతుబంధు కన్వీనర్లు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ఎల్లమ్మ బోనాలు



ప్రత్యేక పూజలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

రాయపర్తి : మండలంలోని ఊకల్‌లో బుధవారం ఎల్లమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మకు ప్రత్యేక బోనాలను సమర్పించారు. ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, డైరెక్టర్ యాదగిరిరెడ్డి, గొళ్లపల్లి సదాశ్రీను, పోలెపాక భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాయపర్తి మండలంలోని సన్నూరు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్ కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ యాదగిరిరెడ్డి, ఎంపీటీసీ వెంకన్న, జాజునాయక్, పర్పాటి రవీందర్‌రెడ్డి, బాషబోయిన సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

‘దేశాన్ని పాలించే హక్కు బీజేపీకి లేదు’



సమావేశంలో మాట్లాడుతున్న బాబు

దుగ్గొండి : కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకువచ్చి కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచిపెడుతున్న బీజేపీకి దేశాన్ని పాలించే నైతిక హక్కు లేదని సీపీఎం అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపల్లి బాబు అన్నారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతుసంఘాల మండల సదస్సు బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చి కార్మికులను బానిసత్వంలోకి నెట్టిందన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్షణ ర్యాలీకి రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సదస్సులో బోళ్ల కొంరయ్య, వేములపల్లి ఓదేలు, పుచ్చకాయల నర్సింహారెడ్డి, పుట్టపాక రాజేందర్, తాళ్లపల్లి రవి, కొంగర నర్సింహాస్వామి,కోడెం రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే లింగయ్య క్షమాపణ చెప్పాలి



ఎస్సైకి ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట రూరల్ : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బీజేపీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని నర్సంపేట పట్టణ బీజేపీ అధ్యక్షుడు బాల్నె జగన్ డిమాండ్ చేశారు. నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే లింగయ్యపై బుధవారం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, బీజేపీ నాయకుల భార్యలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, యువమోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్, ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్‌కుమార్ , బొడిగె ఈశ్వర్‌గౌడ్, ఠాకూర్ విజయ్‌సింగ్, వల్లాజీ నరేందర్, కందగట్ల నాగరాజు, బీజేపీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

బహుజన బాంధవుడు కాన్షీరాం



చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

వర్ధన్నపేట : బహుజన బాంధవుడు కాన్షీరాం జయంతిని పురస్కరించుకుని బుధవారం వర్ధన్నపేటతో పాటు కట్య్రాలలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. వర్ధన్నపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కాన్షీరాం చిత్రపటానికి జేపీసీ నాయకుడు తుమ్మల శ్రీధర్, జన్ను ప్రభాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కట్య్రాల గ్రామంలోని గ్రంథాలయం వద్ద దళిత శక్తి ప్రోగ్రాం సభ్యుల ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో రామగిరి వెంకన్న, కొండేటి భాస్కర్, సుధాకర్, హరిప్రసాద్, శ్రీనివాస్, బాబు, కట్య్రాలలో బర్ల నగేష్, కొమ్మాలు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొట్ల నరేష్

నర్సంపేట రూరల్ : టీఎస్‌పీఎస్‌సీలో పేపర్ లీకేజీల వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. బుధవారం నర్సంపేటలోని ప్రభుత్వ పాఠశాలో ఆవరణలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారుల నిర్లక్ష్యం వల్లనే పేపర్ లీకేజీ అయిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వంశీ కుమార్, రమేష్, రాజు, నవీన్, శివ, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : టీఎస్‌పీఎస్‌సీ అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని తెలంగాణ జన సమితి(టీజేఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలిశాల రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం వర్ధన్నపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిరుద్యోగులంతా ఒక్కతాటిపై వచ్చి ప్రభుత్వం సమాధానం చెప్పేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంతకు ముందు నిర్వహించిన పరీక్షల పరిస్థితి ఇదే తతంగం ఉండొచ్చని నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటోందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఆందోళనకు గురికావద్దని వారికి మద్దతుగా తాము ఉన్నామన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఆర్థిక అక్షరాస్యత సదస్సు

దుగ్గొండి : రైతులు, చిరు వ్యాపారస్తులు ప్రైవేటు రుణాలు తీసుకుని అధిక వడ్డీలతో సతమతం కావొద్దని బ్యాంకులలో రుణం తీసుకుని తక్కువ వడ్డీతో ఆర్థిక ప్రగతి సాధించాలని ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ వేణుధనుంజయ అన్నారు. మండలంలోని మందపల్లిలో బుధవారం ఆర్థిక అక్షరాస్యత సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఖాతాదారుడు బ్యాంకులో కేంద్రం ప్రవేశపెట్టిన బీమా పథకాలు జీవన్ జ్యోతి, సురక్షాబీమా, అటల్ పెన్షన్ స్కీంలో చేరి భద్రత పొందాలన్నారు. పరిచయం లేని వారికి ఓటీపీలు చెప్పడం, ఏటీఎం కార్డు పిన్‌నంబర్లు చెప్పడం వల్ల ఖాతా నుంచి డబ్బు దోపిడికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ ప్రతినిధులు భాస్కర్, మౌనిక, శ్రీకాంత్, బ్యాంక్ మిత్ర సరిత, ఫీల్డ్ అసిస్టెంట్ రాణి పాల్గొన్నారు.

జీపీ కార్యదర్శికి సన్మానం

గీసుకొండ : మండలంలోని జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ మరియపురం పంచాయతీ కార్యదర్శి నల్లెళ్ల స్వప్నను బుధవారం జిల్లా సంక్షేమ అధికారి శారద సన్మానించారు. ప్రశంసనీయంగా విధులను నిర్వహిస్తున్నందుకు వరంగల్ నగరంలోని కొత్తవాడ పద్మశాలీ భవన్‌లో మహిళా దినోత్సవ ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వప్నను సన్మానించారు. సర్పంచ్ బాలిరెడ్డి, గ్రామస్తులు అభినందించారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

చెన్నారావుపేట : ఇంటింటా తెలుగుదేశం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కేంద్రంలో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అడుప నర్సింగరావు బుధవారం ప్రారంభించారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లాడి వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శి అల్లాడి వెంకటనారాయణ, ఎండీ జాన్‌మియా, సాంబయ్య, మహేష్, సమ్మయ్య, ఐలయ్య, రాజు తదితరులు ఉన్నారు.

ఇంటర్ పరీక్షలు ప్రారంభం



నెక్కొండ: పరీక్ష కేంద్రంలోకి వెళ్తున్న విద్యార్థులు



సంగెం: ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద..

నెక్కొండ : ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. కాగా మండలంలోని రెండు కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలో 20మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఆయా కేంద్రాల సీఎస్‌లు కరుణశ్రీ, ఉదయశ్రీ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 257మంది విద్యార్థులకు గాను 250మంది హాజరయ్యారు. అలాగే మోడల్ కళాశాలలో 180మంది విద్యార్థులకు గాను 172మంది హాజరయ్యారు.కాగా ఒకేషనల్ విద్యార్థులు 89మందికి 84 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ డీఎస్.వెంకన్న తనిఖీ చేశారని పేర్కొన్నారు. ఆయా కేంద్రాల డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు శ్రీనివాస్, సదానందం పాల్గొన్నారు.

ఖానాపురంలో..

ఖానాపురం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఇంటర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 132మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. కాగా ఈ పరీక్షలను జితేందర్‌రెడ్డి, శ్రీధర్, ప్రభాకర్ పరిశీలించారు.

పర్వతగిరిలో..

వరంగల్ (పర్వతగిరి) : మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కళాశాలలో 198మంది, మోడల్ స్కూల్‌లో 163మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. సోషల్ వెల్ఫేర్ కళాశాలలో ముగ్గురు విద్యార్థులు పరీక్షకు హాజరు కాలేదు. సెంటర్ల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

రాయపర్తిలో..

రాయపర్తి : మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బుధవారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి.సెంటర్‌లో 269 మంది విద్యార్థులకు గాను 246మంది పరీక్ష రాసినట్లు, 23మంది గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ తెలిపారు.

సంగెంలో..

సంగెం : ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు తెలుగు, ఒకేషనల్ జీఎఫ్‌సీ పరీక్షకు 216మంది హాజరు కావాల్సి ఉండగా 208మంది విద్యార్థులు హాజరయ్యారు. ఎనిమిది మంది గైర్హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ నూకల శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

జనచైతన్య యాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

నర్సంపేట : ఈనెల 17నుంచి 29వ తేదీ వరకు సీపీఎం ఆధ్వర్యంలో జనచైతన్య యాత్ర ప్రారంభ సభ వరంగల్‌లోని ఆజాంజాహి మిల్ గ్రౌండ్‌లో జరుగుతుందని, ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు కోరారు. ఈ మేరకు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జన చైతన్య యాత్ర పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ కంపెనీలకు రూ. లక్షల కోట్లు కట్టబెడుతూ ప్రజలపై భారాలను మోపుతూ కోట్లాది మందిని నిరుపేదలు చేస్తున్నారని అన్నారు.

పరిహారం అందించడంలో విఫలం




రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న పోలీసులు

నల్లబెల్లి : వడగళ్ల వానతో పంటలు నష్టపోయిన రైతులకు సకాలంలో పరిహారం అందించడంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని శనిగరం శివారు జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేశారు. దీంతో వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో వద్దకు చేరుకుని వారితో చర్చించి రాస్తారోకో విరమింపజేశారు. ఈ సందర్భంగా చిట్యాల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని అందించకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల ముందు రైతులకు పరిహారం పంపిణీ చేసి రాజకీయ లబ్ధిపొందేందుకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వైనాల అశోక్, చార్ల శివారెడ్డి, ఇస్తారి శేఖర్, పురుషోత్తం సురేష్, సంపత్ రెడ్డి, చిట్యాల ఉపేందర్ రెడ్డి, జిల్లా మునేందర్, బత్తిని మల్లయ్య, భూక్య బాష్‌సింగ్, రజిల్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

రాస్తారోకో చేయడం సిగ్గుచేటు


పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేయడం సిగ్గుచేటని బీఆర్‌ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు సంక్షేమానికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. త్వరలోనే అర్హులైన రైతులందరికి ఎమ్మెల్యే పరిహారం చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో చెట్టుపల్లి మురళీధర్, ఇంగ్లీ శివాజీ, మామిండ్ల మోహన్ రెడ్డి, మాలోత్ ప్రతాప్ సింగ్, గోనెల నరహరి, క్యాతం శ్రీనివాస్, నూనవత్ వెంకన్న, ధర్మారం సాంబయ్య, కక్కెర్ల సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు పనుల అడ్డగింత



వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని చింతనెక్కొండ నుంచి చౌటపల్లి గ్రామానికి వెళ్లడానికి చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం రైతులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత లేదని, కేవలం ఇంచు మందంతో బీటీ వేస్తున్నారని తెలిపారు.సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన రోడ్డు పనులు చేపట్టేలా పర్యవేక్షించాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు సూరినేని సంపత్‌రావు, ఇరుకు పాపారావు, కొమురయ్య, పుల్లారావు, రాములు, యాదగిరి, సాంబయ్య, ఐలయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీవీ రామన్ సైన్స్ క్లబ్ ఏర్పాటు



సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న హెచ్‌ఎం

చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి హైస్కూల్‌లో సీవీ రామన్ సైన్స్ క్లబ్‌ను బుధవారం ఏర్పాటు చేసినట్లు హెచ్‌ఎం ఫ్లోరెన్స్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ క్లబ్ ద్వారా విద్యార్థులకు సైన్స్‌లో వినూత్న ఆలోచనలతో జ్ఞానాన్ని పెంపొందించవచ్చన్నారు. శాస్త్రీయ, పరిశోధన, దృక్పథాన్ని పెంపొందించడానికి ఉపయోగపడుతుందన్నారు. సెమినార్, వర్క్‌షాపు, ఎగ్జిబిషన్, వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో భౌతిక, రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పన్నింటి బాలాజీరావు, కన్వీనర్ ఉమారాణి, సీహెచ్ మాధవి, బయోలజీ సైన్స్ ఇన్‌చార్జ్‌గా జీ సుందర్, భార్గవి, కీర్తి ప్రసన్న, సిద్దార్థ ప్రభాస్, సాత్విక్, ఆకాష్, స్పందన, శ్రీజ ఉన్నారు.